రిపోర్టర్లు కావలెను

తొలి సమయం

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 239 గురువారం10-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


- రెండు రోజులుగా నేపాల్‌ను కుదిపేస్తున్న హింసాత్మక నిరసనలు
- భారత్-నేపాల్ సరిహద్దులో హై అలర్ట్ ప్రకటించిన కేంద్ర ఏజెన్సీలు
- నేపాల్ అల్లర్లను ఆసరాగా చేసుకుని చొరబాట్లకు ఆస్కారం
- ఉత్తరాఖండ్, యూపీ, బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో భద్రత కట్టుదిట్టం
- సరిహద్దుల్లో ఎస్ఎస్‌బీ, పోలీసు బలగాల నిరంతర గస్తీ బోర్డర్ చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు

## నేపాల్‌లో అల్లర్లు.. భారత్ సరిహద్దులో

# హై అలర్ట్

**పొరుగు దేశమైన నేపాల్‌లో గత రెండు రోజులుగా హింసాత్మక నిరసనలు చెలరేగుతున్న నేపథ్యంలో భారత్-నేపాల్ సరిహద్దులో కేంద్ర ఏజెన్సీలు హై అలర్ట్ ప్రకటించాయి. నేపాల్‌లోని అశాంతిని ఆసరాగా చేసుకుని సంఘ విద్రోహ శక్తులు భారత భూభాగంలోకి ప్రవేశించి, సరిహద్దు రాష్ట్రాల్లో హింసను ప్రేరేపించే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి.**

. ఈ హెచ్చరికలతో ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల పోలీసులతో పాటు సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) బలగాలను అప్రమత్తం చేశారు.ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం, నేపాల్‌లో నెలకొన్న గందరగోళ పరిస్థితులను అదునుగా తీసుకుని కొందరు దుండగులు సరిహద్దు దాటి వచ్చి, ఇక్కడి ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కల్పించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో సరిహద్దు వెంబడి భద్రతను అత్యంత కట్టుదిట్టం చేశారు. భద్రతా బలగాలు అప్రమత్తంగా ఉండాలని, నిఘాను తీవ్రతరం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.ఉత్తరాఖండ్‌లోని చంపావత్ జిల్లా, నేపాల్‌లోని మహేంద్రనగర్‌తో సరిహద్దు పంచుకుంటుంది. అక్కడ నేపాల్ సైన్యం కర్ఫ్యూ విధించడంతో భారత భూభాగంలో భద్రతను పెంచారు. పితోర్‌గఢ్ జిల్లాలోని ధార్చులాలో కూడా నిఘా పెంచారు. ఇక్కడ నివసించే




చాలా మందికి నేపాల్‌లో బంధువులు ఉండటంతో వారిలో ఆందోళన నెలకొంది.బీహార్‌లోని మధుబని జిల్లాలోనూ ఎస్ఎస్‌బీ బలగాలను మోహరించారు. అక్కడి ఎస్పీ యోగేంద్ర కుమార్ మాట్లాడుతూ, "నేపాల్ పరిస్థితుల దృష్ట్యా మధుబని పోలీసులు పూర్తి అప్రమత్తంగా ఉన్నారు. సరిహద్దు దాటుతున్న వారి గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే అనుమతిస్తున్నాం. సంఘ విద్రోహ శక్తులు ఎవరూ సరిహద్దు దాటకుండా చూస్తున్నాం" అని తెలిపారు.యూపీలో ఏడు సరిహద్దు జిల్లాలైన పిలిభిత్, లఖింపూర్ ఖేరి, బహ్రైచ్, శ్రావస్తి, బలరాంపూర్, సిద్ధార్థ్‌నగర్, మహారాజ్‌గంజ్‌లలో భద్రతను కట్టుదిట్టం చేశారు. 73 చెక్‌పోస్టుల వద్ద నిరంతర గస్తీ, తనిఖీలు నిర్వహిస్తున్నట్లు డీజీపీ రాజీవ్ కృష్ణ తెలిపారు. లఖింపూర్ ఖేరిలో బీఎస్ఎఫ్, ఇతర భద్రతా బలగాలతో కలిసి జాయింట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎస్‌పీ సంకల్ప్ శర్మ చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో ఉన్న పానీటంకీ సరిహద్దు వద్ద కూడా భద్రతా బలగాలు నిరంతర నిఘా కొనసాగిస్తున్నాయి.



## నేపాల్ సారథి సుశీల కర్కి

నేపాల్ లో ఏర్పడనున్న కొత్త ప్రభుత్వానికి మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కి నాయకత్వం వహిస్తారు. ఈ మేరకు జనరల్ జెడ్ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. దాదాపు ఐదు వేలమంది యువకులు వర్చువల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు.జనరల్ జెడ్ ఆన్ లైన్ లో నిర్వహించిన సమావేశం ప్రధానంగా దేశ అత్యున్నత పదవికి అర్హులైన అభ్యర్థులపై ప్రధానంగా చర్చించింది. ఒకదశలో ఖాట్మండు మేయర్ బాలెన్ షా పట్ల అనుకూలత వ్యక్తమైనా, ఆయనను సంప్రదించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడంతోమెజారిటీ సభ్యులు సుశీల కర్కి పేరుకు మద్దతు తెలిపారని జనరల్ జెడ్ ప్రతినిధి వెల్లడించినట్లు నేపాల్ మీడియా పేర్కొంది. జనరల్ జెడ్ ప్రతినిధులు ముందుగా సుశీల కర్కి ని సంప్రదించగా, కనీసం వెయ్యిమంది తన పేరును సమర్థించిన పక్షంలోనేతాను ఈ బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధపడతానని పేర్కొనగా, ఆమె పేరును ప్రతిపాదిస్తూ 2,500 మందికి పైగా యువకులు సంతకాలు చేశారు.సమావేశంలో సుశీల కర్కి పేరుతో పాటు, నేపాల్ విద్యుత్ అథారిటీ చీఫ్ కుల్మాన్ ఘిసింగ్, యువనాయకుడు సాగర్ ధకల్, ధరణ్ మేయర్ హర్కా సంపాంగ్ ల పేర్లు కూడా ప్రస్తావనకు వచ్చినా సుశీల కర్కి ప్రధానమంత్రి పదవికి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.కల్లోల నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాత్కాలిక సారథిని ఎన్నుకునేందుకు అక్కడి యువత (జెన్‌జెడ్) ముమ్మర చర్చలు జరుపుతోంది. తాత్కాలిక సారథిగా బాధ్యతలు స్వీకరించేందుకు ఆమె కూడా సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. అవినీతికి వ్యతిరేకంగా



## వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోటు

వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లు విడుదల చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు


మిగతా 2లో


## "కోయ మూలాలను మరిచి"న

# సమ్మక్క-సారక్క గద్దెల నిర్మాణం..

**"శ్రీ సమ్మక్క సారలమ్మ పగిడిద్ద రాజు,గోవిందరాజు, గద్దెల నూతన నిర్మాణం మేము వ్యతిరేకం కాదు అని కానీ ఆ ఏర్పాటు చేసే విధానం లో ఆదివాసి సంఘాల అభిప్రాయాలు, ఆదివాసి పెద్దల అభిప్రాయాలు,వేల్పు జాతరల తలపతుల సలహాలు సూచనలు, ఎందుకు తీసుకోలేదు అని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ ఎ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు రవి సంయుక్తముగా ఓ ప్రెస్ నోట్ విడుదల చేసారు వారి అభిప్రాయాలను అనుసరించి"**


3






- మేడారం గద్దెల మార్పిడిలో ఆదివాసి పెద్దల, సంఘాల,తలపతుల అభిప్రాయాలు తెలుసు కోవాలని కోరుతున్న తుడుం దెబ్బ, ఆదివాసి విద్యార్థి సంఘము
- సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవింద రాజు కేవలం పూజారుల దేవతలు కాదు యావత్ భారత దేశ ఆదివాసీల దేవతలు
- చరిత్ర తెలువ కుండా ఏక పక్ష నిర్ణయాలు తీసుకుంటే చారిత్రక తప్పిదం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆదివాసీ సంఘాలు..
- పునరాలోచన సమావేశం నిర్వహించి మంత్రి సీతక్క చొరవ చూపాలని వెల్లు వెత్తుతున్న అదివాసి సామాజిక సంఘాల అభిప్రాయాలు
- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్ ఏఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి..

## బోధన్‌లో ఉగ్రకలకలం




2




## ఏసిపి (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్) హరీష్ కుమార్ కు మానుకోట క్లాస్ మెట్స్ చే ఘనంగా ఆత్మీయ సన్మానం..

**తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 10:**పిసీపీ ( అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్) హరీష్ కుమార్ కు మానుకోట కు చెందిన అతని డిగ్రీ క్లాస్ మెట్స్ ఘనంగా ఆత్మీయ సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో తొలి సమయం దినపత్రిక ఎడిటర్ వి. అయోధ్య రామయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆత్మ చైర్మెన్ నల్లు సుధాకర్ రెడ్డి, కంటి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కాలేరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు వీరంతా ఖమ్మం జిల్లా కేంద్ర లోని శీలం సిద్ధారెడ్డి కాలేజీలో బీఎస్సీ (బి జెడ్ సి) 1989-91 డిగ్రీ బ్యాచ్ మెట్స్ గా గమనార్హం

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!



# భారత్-అమెరికా వాణిజ్య చర్చలకు సిద్ధం.. ట్రంప్ ట్వీటుకు మోడీ ఓకె

ఒప్పందం కుదుర్చుకునేందుకు రెండు వైపుల నుంచి ప్రతినిధి బృందాలు రంగంలోకి దిగాయని చెప్పారు. భారతీయ సరుకులపై ట్రంప్ నుంచి ఏకంగా 50 శాతం వరకూ సుంకాల విధింపు , తరచూ భారత్‌పై మోడీ ఘాటైన మాటల నడుమ ఇరుదేశాల మధ్య సంబంధాలు బెడిసికొట్టిన దశలోనే ఇప్పుడు మోడీ అంతకు ముందు ట్రంప్ నుంచి ట్రేడ్ డీల్‌పై సానుకూలత వ్యక్తం కావడం కీలక పరిణామం అయింది. వచ్చే కొద్ది వారాలలోనే తాను మోడీతో మాట్లాడే అవకాశం ఉంటుందని భావిస్తున్నట్లు, ఇది ఒప్పందం ఖరారుకు దారితీస్తుందని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడంపై మోడీ కూడా సంతోషం వ్యక్తం చేశారు. ఇరుదేశాలూ మిత్రదేశాలు.
ఈ బంధం ముందుకు సాగుతుందని మోడీ వెల్లడించారు. తాను కూడా ట్రంప్‌తో నేరుగా మాట్లాడాలనుకుంటున్నానని, ఇరుదేశాల ప్రజల మరింత ఉజ్వల , సంపన్న భవిత నెలకొనే అధ్యాయం కోసం ట్రంప్‌తో పాటు తానూ ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. మోడీ వ్యాఖ్యలను వెంటనే ట్రంప్ తమ ట్రూత్ సోషల్ మీడియాలో ఇద్దరి ఫోటోలతో పొందుపర్చారు. ఇరువురు నేతల పరస్పర ఆశాభావ ప్రకటనల దశలో ఇక వచ్చే కొద్దిరోజుల్లోనే ట్రంప్ సంబంధిత విశ్వసనీయ అధికారిక బృందం భారత్‌కు చేరుకుంటుంది. ఈ దశలోనే ట్రేడ్ డీల్‌కు రంగంల సిద్ధం అవుతుందని భావిస్తున్నారు. అయితే ఈ బృందం ప్రత్యేకించి భారతీయ నౌకాదళం కోసం అత్యంత అధునాతనమైన బహుళ స్థాయి తీర ప్రాంత గస్తీ యుద్ధ విమానం పి8ఐ కొనుగోలు ఒప్పందం ఖరారుకు అని అధికార వర్గాలు తెలిపాయి. ట్రేడ్ డీల్ ఖరారు కూడా ఈ బృందం ప్రత్యేక చర్చనీయాంశం అవుతుందని వెల్లడైంది. ఈ నెల ఆరంభం నుంచి మోడీ పట్ల, భారత్ పట్ల ట్రంప్ సానుకూల స్పందన ప్రకటనలు వెలువడుతున్నాయి. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక బంధం అత్యంత కీలకమైనదని, దేని గురించి ఆందోళన వెందాల్సిన అవసరం లేదని ట్రంప్ ప్రకటిస్తూ వచ్చారు. ఇక ఒక్కరోజు క్రితమే ఫైనాన్షియల్ టైమ్స్ లో భారత్‌కు వ్యతిరేకంగా ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వచ్చిన వార్తను ట్రంప్ కానీ ఆయన అధికారిక యంత్రాంగం కానీ నిర్ధారించలేదు. రష్యా ముడిచమురు సేకరణకు ప్రతిగా భారత్‌పై వంద శాతం సుంకాలు విధించాల్సిందే అని ట్రంప్ యూరోపియన్ యూనియన్‌ను ఆదేశించినట్లు వెలువడ్డ వార్త నిజం కాదని స్పష్టం అయింది. ఇరువురు నేతలు ఇప్పుడు ట్రేడ్ డీల్ త్వరలోనే ఖాయం అనే పరస్పర ప్రకటనలకు దిగుతూ రావడంతో భారత్ అమెరికా బంధం నీలినీడలు తొలిగిపోతాయనే దౌత్యవర్గాలు స్పందిస్తున్నాయి.

# ఇండ్లు కూల్చడమేనా?

సర్దార్ ఇంటిని కూల్చివేస్తే ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా తన ఇల్లు కూలగొడుతుందన్న భయంతో కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ప్రాణాలు తీసుకుందని గుర్తుచేశారు. డబ్బున్న పెద్దల జోలికి హైడ్రా పోదన్న కేటీఆర్, దుర్గం చెరువులో అక్రమంగా ఇల్లు కట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటిని కూల్చే దమ్ముందా అని ప్రశ్నించారు.
ప్రధాని మోడీని పెద్దన్నలా భావించి ఆయన మార్గదర్శనంలో రేవంత్ రెడ్డి నడుస్తోన్న విషయాన్ని మైనార్టీలు ఇప్పటికైనా గుర్తించాలని కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించే బీజేపీ, మోడీ, సీబీఐ లాంటి అంశాల్లో కాంగ్రెస్ భావజాలానికి వ్యతిరేకంగా రేవంత్ పనిచేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ కు ఓటేస్తే నరేంద్ర మోడీకి, బీజేపీకి వేసినట్టే అన్నారు. గడిచిన పదేళ్లలో మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ విమర్శించారు. చరిత్రలో తొలిసారి మైనార్టీ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసిందన్నారు. ఎమ్మెల్సీ ఇస్తామని మోసం చేయడంతో పాటు షాదీ ముబారక్, మైనార్టీ గురుకుల పాఠశాలలు వంటి సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసిందని చెప్పారు. ఇప్పటివరకు ఒక్క మైనార్టీ విద్యార్థికి కూడా స్కాలర్‌షిప్ అందించలేదన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పెన్షన్లు పెంచలేదని, రైతుబంధు ఎగ్గొట్టారని, ఆడబిడ్డలకు నెలనెలా రూ.2500 ఇవ్వడం లేదన్నారు.
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అడ్డగోలు అబద్దపు హామీల ప్రభావానికి గురై మోసపోయిన ప్రజలు ఇవాళ కాంగ్రెస్ ను తీవ్రంగా ద్వేషిస్తున్నారని అన్నారు. తమ అసమర్థతకు రాష్ట్ర ప్రభుత్వం అప్పులను కారణంగా చూపించి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ హఠాత్తుగా దూరమవుతారని ఊహించలేదని చెప్పారు. ఎవరూ కోరుకోని ఉప ఎన్నిక ఇదన్నారు. తన ఇబ్బందులను గోపినాథ్ ఎన్నడూ తమతో పంచుకోలేదన్నారు. రాజకీయ నాయకుల జీవితాలు బయటికి కనిపించేలా ఉండవన్న సంగతి గోపినాథ్ కుటుంబాన్ని చూస్తే అర్థం అవుతుందన్నారు. జూబ్లీహిల్స్‌లో ఏ ఒక్కరికి కష్టమొచ్చినా ఆదుకుని, ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేసిన గోపినాథ్ కుటుంబానికి జూబ్లీహిల్స్ ప్రజలు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని పీజేఆర్ కుమారుడు, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారన్న కేటీఆర్, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ పరిస్థితి మెరుగ్గా ఉందని పలు సర్వేలు చెబుతున్నాయన్నారు.
కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేసి బంపర్ మెజార్టీకి కృషి చేయాలన్నారు. గత ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలోని అన్ని సీట్లను గెలిపించి ప్రజలు బీఆర్ఎస్ కు అండగా నిలిచారన్న కేటీఆర్, అదే స్ఫూర్తితో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గెలిపించుకుని, హైదరాబాద్ గులాబీ అడ్డా అన్న సందేశాన్ని దేశానికి ఇవ్వాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 14వ తేదీలోపు ప్రతి ఇంటికి వెళ్లి, గోపినాథ్ చేసిన పనులు, సేవలను ఓటర్లకు గుర్తుచేయాలన్నారు. బీఆర్ఎస్ అభిమానులు, సానుభూతిపరుల ఓట్లు గల్లంతైతే వెంటనే నమోదు చేయించాలని సూచించారు. యుద్ధంలా పోరాడితేనే విజయం సాధ్యమవుతుందని కార్యకర్తలకు దిశానిర్దేశనం చేశారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, రహ్మత్ నగర్ ఇంచార్జీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, పి. విష్ణువర్ధన్ రెడ్డి, కోరుకంటి చందర్, దివంగత మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత తో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్ మానండి:హరీశ్‌రావు

చేస్తున్న రైతన్నల ఆగ్రహ జ్వాలలే నిదర్శనమన్నారు. ఇది కాంగ్రెస్ తెచ్చిన సంక్షోభం, రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల రైతన్నకు వచ్చిన సంక్షోభమన్నారు. యూరియా అడిగిన పాపానికి రైతుల చెంపలు చెల్లుమనిపించిన సోకాల్ ప్రజా పాలన ఇదని, 22 నెలల పాలనలో యావత్ తెలంగాణ రైతాంగాన్ని నడి రోడ్డు మీదకు ఈడ్చిన దుర్మార్గ పాలన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది, రేవంత్ రెడ్డిదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ పాలనలో సకాలంలో సరఫరా అయిన యూరియాను ఇప్పుడు ఎందుకు చేయలేకపోతున్నారు? పాలకులు మారగానే పాలసీలు మారిపోతాయా? రైతుల కష్టాలు తీర్చని ప్రభుత్వం ఏండి ఏం లాభం?కేంద్రం నుంచి యూరియా తెప్పించడంలో, సరఫరాలో ఈ ప్రభుత్వానికి ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకపోవడం శోచనీయమన్నారు రాష్ట్రంలో రెండు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తుండం దారుణమని మండిపడ్డారు. రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరం వైఫల్యం చెందిందన్నారు. రైతు డిక్లరేషన్ అని దగా చేసారని వెల్లడించారు. రుణమా ఫీ, రైతు భరోసా, పంట బోనస్ పేరుతో పచ్చి మోసం చేసారన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను కన్నీళ్లు పెట్టిస్తున్నరని, అరిగోస పెడుతున్న రని ఆవేదన వ్యక్తం చేశారు. జై కిసాన్ అని నాటి కాంగ్రెస్ అంటే, నై కిసాన్ అని నేటి నేటి రేవంతు అంటున్నాడన్నారు. బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు ఉండి ఏం లాభం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకోవడం తప్ప చేస్తున్నదేం లేదు. బిజెపి, కాంగ్రెస్ నిర్లక్ష్యం వైఖరి రైతాంగా నికి మరణ శాసనంగా మారిందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 10శాతం తగ్గించడంతో ఆయిల్ ఫాం రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.
తాజాగా అమెరికా నుంచి దిగుమతి అయ్యే పత్తిపై సుంకాన్ని ఎత్తివేయడంతో మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టె బాధ పడుతున్నారని వెల్లడించారు. ఇక యూరియా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వైఖరి వల్ల రైతులు కంటి నిండా నిద్ర పోని పరిస్థితి నెలకొందన్నారు. ఇన్ని సమస్యలు రైతులను చుట్టుముడుతున్నా ఇక్కడి బిజెపి, కాంగ్రెస్ ఎంపిలకు ఉలుకు లేదు, పలుకు లేదన్నారు. 8 మంది బిజెపి ఎంపిలు, 8 మంది కాంగ్రెస్ ఎంపిలు ఉండి తెలంగాణకు చేస్తున్నది ఏమున్నదని, ఏమీ లేదని, శుష్క ప్రియాలు శూన్య హస్తాలు. పామాయిల్ పై దిగుమతి సుంకం తగ్గింపును ఉపసంహరించుకోవాలని, పత్తిపై ఎత్తివేసిన దిగుమతి సుంకాన్ని యదావిధిగా కొనసాగిం చాలని ఈ మేరకు ఎంపిలు కేంద్రం పై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి పనికి మాలిన డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని, రైతాంగానికి అవసరమైన యూరియా సరఫరా చేయడంపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేదంటే యూరియా కోసం రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు

బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయన శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్థి నష్టం తగ్గిందని అన్నారు.
సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని, ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలకు కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని ఈ సమావేశంలో మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్అండ్‌బి, విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిజమైన జర్నలిస్టులకు మేలు జరగాలి : నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, ఐఅండ్‌పిఆర్ స్పెషల్ కమిషనర్ సి. హెచ్ ప్రియాంక, సిపిఆర్ఓ మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్టుల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హై పవర్ కమిటీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థిక శాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

# ట్రంప్ డబుల్ గేమ్.. దాడి మొదలైన తర్వాత అమెరికా నుంచి ఫోన్

%వాషింగ్టన్: హమాస్ నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడికి సంబంధించి అమెరికాకు సమాచారం ఉన్నప్పటికీ ఖతార్‌కు దాన్ని చెప్పడంలో ఆలస్యం చేసింది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ డబుల్ గేమ్ ఆడుతున్నారనే భావన మొదలైంది. ఇజ్రాయెల్ చేసిన దాడిలో హమాస్ కీలక నేత ఖలీల్‌అల్‌హయ్యా కుమారుడితో సహా ఆరుగురు మృతి చెందారు. దీని గురించి అమెరికాకు ముందే సమాచారం ఇచ్చామని టెల్ అవీవ్ చెప్పింది. యూఎస్ కూడా దాన్ని అంగీకరించింది. దాడి గురించి ఖతార్‌కు సమాచారం ఇచ్చామని అగ్రరాజ్యం పేర్కొంది. అయితే దాడులు మొదలైన 10 నిమిషాల తర్వాత యూఎస్ నుంచి తమకు కాల్ వచ్చిందని ఆ దేశ విదేశాంగ శాఖ అధికారి పేర్కొన్నారు. పేలుళ్లు జరుగుతుండగా, అమెరికా అధికారి ఒకరు ఫోన్ చేశారన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి చివరి హెచ్చరికగా యూఎస్ ప్రతిపాదన మేరకే దోహాలో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమం లోనే ఇజ్రాయెల్ దాడి చేయడం గమనార్హం. కాగా, ఈ సమాచారం ఉన్నప్పుడు ముందుగానే ఎందుకు తెలియజేయలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. %ఇటీవల మిత్రదేశాలతో కూడా ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. మిత్రదేశమంటూనే భారత్‌పై భారీ సుంకాల మోత మోగించారు. తాజా దాడులతో ఖతార్‌కు కూడా ట్రంప్ నుంచి అలాంటి చేదు అనుభవం ఎదురైనట్టు ఉంది. అమెరికాఖతార్ మధ్య బంధం ఇటీవల బలపడింది. ఆ దేశ పాలకుల నుంచి విలాసవంతమైన విమానాన్ని అధ్యక్షుడు బహుమతిగా అందుకున్నారు. ఇక ఆ దేశ పర్యటనలో కీలక ఒప్పందాలు కుదుర్చుకొన్నారు. పశ్చిమాసియాలో తన దౌత్య ప్రయత్నాలకు ఈ గల్ఫ్ దేశం కీలకపాత్ర పోషిస్తోంది. హమాస్ ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు మధ్యవర్తిగా వ్యవహరిస్తోంది.



దీంతో అమెరికా మిత్రదేశంపై ఇజ్రాయెల్ దాడి చేయడమనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ దాడులకు సంబంధించి అమెరికా స్పందించిన తీరు గందరగోళానికి దారి తీస్తుంది. వైట్‌హౌస్ ప్రతినిధి కరోలిన్‌లీవిట్ విలేకరులతో మాట్లాడుతూ ఈ దాడి గురించి తెలియజేయాలని పశ్చిమాసియా రాయబారి విట్కాఫ్‌ను ట్రంప్ ఆదేశించారని పేర్కొన్నారు. ఈ సంఘటన తరువాత ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ దాడి గురించి ముందే చెప్పామంటూ హడావుడిగా వివరణ ఇచ్చారు. అనంతరం దాడికి సంబంధించిన నిర్ణయం తాను తీసుకోలేదంటూ పోస్టు పెట్టారు. మరోసారి ఇలాంటి దాడులు జరగవని ఆయన హామీ ఇచ్చారు. ఈ దాడి పూర్తిగా తమ చర్యేనని, ఇందులో యూఎస్ ప్రమేయం లేదంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఖతార్‌కు ట్రంప్ ద్రోహం చేశారంటూ నెట్టింట పోస్టులు వెల్లువెత్తుతున్నాయి.

## నేపాల్ సారథి సుశీల కర్కీ

నేపాల్‌లో కొనసాగుతున్న ఉద్యమం హింసాత్మక సంఘటనలకు దారి తీయడంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో కొత్త సారథిని ఎన్నుకునేందుకు జనరేషన్ జెడ్ ఉద్యమకారులు ప్రయత్నాలు చేస్తున్నారు. దాదాపు 5 వేల మంది బుధవారం వర్చువల్‌గా సమావేశమై మంతనాలు జరిపారు. ఖాట్మండ్‌మేయర్ బాలెన్ షాను తొలుత పరిగణన లోకి తీసుకున్నప్పటికీ, ఆయన నుంచి స్పందన రాలేదని తెలిసింది. దీంతో మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీ వైపు జెన్‌జెడ్ ప్రతినిధులు మొగ్గు చూపినట్టు నేపాల్ మీడియా వెల్లడించింది. బాధ్యతలు స్వీకరించేందుకు కర్కీ సిద్ధమైతే తొలుత ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్‌తో భేటీ కావాల్సి ఉంటుంది. ఆ తర్వాత అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్ ఆమోదం పొందాల్సి ఉంటుందని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**ఎవరీ కర్కీ?**

సుశీలా కర్కీ (72) కి నేపాల్ చరిత్రలో ప్రముఖ స్థానం ఉంది. తొలుత ఉపాధ్యాయురాలిగా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత న్యాయవ్యవస్థలో అడుగు పెట్టారు. నిర్భయంగా సమర్థంగా విధులు నిర్వర్తిస్తూ అవినీతి మరకలేని వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారు. 2009 లో సుప్రీం కోర్టులో అడుగుపెట్టి , శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2016 లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత రాజ్యాంగ మండలి సిఫార్సు మేరకు చీఫ్ జస్టిస్‌గా పూర్తి స్థాయి బాధ్యతలు చేపట్టి , నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డు సృష్టించారు. నేపాల్‌లో గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఆందోళనల్లో ఇప్పటివరకు ముగ్గురు పోలీసులు సహా 25 మంది ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు వెల్లడించారు. మరో 633 మంది గాయాలపాలైనట్టు తెలిపారు. ఆందోళనల్లో గాయపడిన నేపాలీ కాంగ్రెస్ చీఫ్, మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా, ఆయన భార్య విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవ్ బాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వీరు కోలుకుంటున్నట్టు తెలిసింది. నేపాల్‌లో ఆందోళనలు అదుపు లోకి రాకపోవడంతో సైన్యం నిరవధిక కర్ఫ్యూ విధించిన సంగతి తెలిసిందే.ద

## పొరుగు దేశాల్లో పరిస్థితి చూడండి: సుప్రీం

ఉందన్నారు. "మన రాజ్యాంగం చూసి గర్విస్తున్నాం. పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి. నేపాల్‌లో పరిస్థితి గమనించండి" అని వ్యాఖ్యానించారు. "అవును%ౌ% బంగ్లాదేశ్ లోనూ " అంటూ జస్టిస్ విక్రమ్ నాథ్ స్పందించారు. బిల్లులను నెల రోజులకు పైగా రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్ల అధికారాలను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించారు. అటువంటి కేసులు తక్కువే ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన అన్ని బిల్లుల్లో 90 శాతం బిల్లులకు గవర్నర్ నెలలోపే సమ్మతి తెలుపుతారని చెప్పారు. 1970 నుంచి 2025 వరకు తమిళనాడుకు చెందిన ఏడు బిల్లులు సహా కేవలం 20 బిల్లులు మాత్రమే రిజర్వులో ఉన్నట్టు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

## బోధన్‌లో ఉగ్రకలకలం

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా బోధన్ ఒక్కసారిగా ఉలికిపడింది. 'ఉగ్ర' లింకులు కలకలం సృష్టించాయి. ఎన్ఐఎ, కేంద్ర దర్యాప్తు సంస్థలు నిజామాబాద్ జిల్లా బోధన్‌లో తనిఖీలు చేపట్టాయి. 'బోధన్ పట్టణంలో బుధవారం తెల్లవారు జామున ఎన్ఐఎ విస్తృతంగా తనిఖీలు ని ర్వహించాయి. కాగాఐఎస్ఐఎస్‌తో సంబంధాలు కలిగి ఉన్నట్లు అ నుమానిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుంది. అనంతరం బోధన్ కోర్టు లో ప్రవేశపెట్టి కస్టడీకి తీసుకున్నట్లు సమాచారం. కాగా ఉగ్రవాద నిరోధక చర్యల్లో భాగంగా కేంద్ర నిఘా సంస్థలు, ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఐఎస్ఐఎస్‌తో సంబంధాలు కలిగి ఉన్న వారిపై నిఘా ఉంచాయి. ఈ క్రమంలో అషర్ డానిష్‌ను జారండ్‌లోని రాంచీలో అరెస్ట్ చేశాయి. అనంతరం అతడు ఇచ్చిన సమాచారం మేరకు దేశ వ్యాప్తంగా తనిఖీలు చేపట్టాయి. ఢిల్లీలో మరో ఉగ్రవాదిని అదుపులోకి తీసుకు న్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని బోధన్ పట్టణంలో కూడా ఎన్ఐఎ బృందాలు జల్లెడ పట్టాయి. పక్కా సమాచారం మేరకు ఉగ్ర మూలాలు కలిగిన వ్యక్తిని అరెస్టు చేశాయి. అతని వద్ద ఐఎస్ఐఎస్ కార్యకలాపాలకు సంబంధించిన కీలక సమాచారం రాబట్టడంతో పాటు ఓ ఎయిర్ పిస్టల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. అయితే ఈ విషయమై స్థానిక పోలీసులు మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మరోవైపు కేంద్ర దర్యాప్తు సంస్థలు సైతం అధికారికంగా విషయాలు వెల్లడించలేదు. గతంలోనూ బోధన్ పట్టణంలో ఉగ్రలింకులకు సంబంధించి ఎన్ఐఎ సహా పలు కేంద్ర దర్యాప్తు సంస్థలు సోదాలు చేపట్టాయి. ఉగ్ర లింకులు కలిగిన వారిపై ఆరా తీశాయి. ప్రత్యేకించి బంగ్లాదేశీయులు, రోహింగ్యాలకు ఇక్కడి నుంచే పాస్‌పోర్టులు జారీ అయిన ఉదంతం కూడా అప్పట్లో తీవ్ర చర్చకు దారి తీసింది. తాజాగా ఐఎస్ఐఎస్‌తో సంబంధాలున్న వ్యక్తి పట్టుబడడం జిల్లాలో చర్చనీయాంశంతో పాటు ఆందోళనలకు తావునిస్తోంది.

## నేపాల్‌లో భారత టూరిస్ట్ ఆవేదన..

%ఖాట్మండ్ : నేపాల్‌లో జెన్‌జడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు ఆందోళనకారులు నిప్పంటించారు. పోఖారా ప్రాంతంలో ఉన్న హోటల్ పైనా వారు దాడికి దిగారు. దాంతో అందులో బస చేస్తోన్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ తనకు సహాయం చేయాలంటూ భారత ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దానికి సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. "నా పేరు ఉపాసన గిల్. వాలీబాల్ లీగ్ కోసం నేపాల్ వచ్చాను. నిరసనలతో పోఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్దపెద్ద కర్రలతో నా వెనకే దూసుకొచ్చారు" అని గిల్ వాపోయారు. వారి నుంచి ఎలాగోలా ప్రాణాలు కాపాడుకున్న ఆమె సహాయం కోసం భారత ప్రభుత్వాన్ని అర్థించారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవని, రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తున్నాయని వెల్లడించారు. "వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతీదీ తగులబెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు చాలా మంది సహాయం కోసం ఎదురు చూస్తున్నారు" అని పేర్కొన్నారు. ఇక ఇప్పటికే నేపాల్‌లో ఉన్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్కడి రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను వెల్లడించింది. అలాగే పరిస్థితులు చక్కబడేవరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్నచోటే ఉండాలని, వీధుల్లోకి రావొద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు స్థానిక యంత్రాంగం ఇచ్చే సూచనలు పరిగణన లోకి తీసుకోవాలని కోరింది. నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తరప్రదేశ్ లోని సొనౌలీ ప్రాంతం మీదుగా భారతీయ పర్యాటకులు తిరిగి స్వదేశానికి వస్తున్నారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వారంతా తమ పర్యటనను అర్థంతరంగా ముగించుకొన్నారు. ఇదిలా ఉంటే చర్చల ద్వారా శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని అధ్యక్షుడు, ఆర్మీ నిరసన కారులను కోరారు. ప్రస్తుతం ఆర్మీ అక్కడ కర్ఫ్యూ ప్రకటించింది. నేపాల్ వెంబడి ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో భారత్ భద్రతను కట్టుదిట్టం చేసింది. సాయంత్రం ఐదు గంటల వరకు దేశ వ్యాప్తంగా కర్ఫ్యూ కొనసాగనుంది.

## 15 ఉద్యోగ సంఘాలకు మళ్లీ గుర్తింపు

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చొరవతో సుధీర్ఘకాలం తర్వాత తెలంగాణ రాష్ట్ర ఉద్యోగసంఘాలు తిరిగి ప్రభుత్వ గుర్తింపునకు నోచుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఉద్యోగసంఘాలకు గుర్తింపు ఇవ్వాలన్న ఉద్యోగ సంఘాల విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలిపింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు(జివో నెం.185) జారీచేసింది. మంగళవారం ఉద్యోగ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో సమావేశమయ్యారు. వెంటనే సాధారణ పరిపాలన శాఖ(జిఏడి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్హర్ మహేష్ దత్ ఎక్కా కు చీఫ్ సెక్రెటరీ వారితో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని నిర్దేశించారు. బుధవారం మధ్యాహ్నం పర్మనెంట్ మెంబర్స్‌గా తొమ్మిది ఉద్యోగ సంఘాలు, రోటేషన్ ప్రాతిపదికన ఆరు ఉద్యోగ సంఘాలుల మొత్తం 15 ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం గుర్తింపునిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. పర్మనెంట్ మెంబర్స్‌గా తెలంగాణ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్(టిఎన్జీవో సెంట్రల్ యూనియన్),తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సెంట్రల్ అసోసియేషన్), డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రెటేరియేట్ అసోసియేషన్(టిజిఎస్ఎ), ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టిచర్స్ యూనియన్(పిఆర్‌టియు టిఎస్), స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్(ఎస్టీయూ టిఎస్), తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్(ట్రెసా), తెలంగాణ క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్(టిఎస్ యూటిఎఫ్), తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టిఆర్‌టిఎఫ్) ఉన్నాయి. రోటేషన్ ప్రాతిపదికన ఆరు ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం గుర్తించింది. వాటిలో తెలంగాణ సెక్రెటేరియేట్ ఆఫీసర్స్ అసోసియేషన్(టిజిఎస్ఓఎ), డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టిజిటిఎ), తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియుఎస్), స్కూల్ టీచర్స్ ఫెడరేషన్(ఎస్టీఎఫ్), గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉన్నాయి. ఉద్యోగసంఘాల గుర్తింపునిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగసంఘాల జేఏసి ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలతో దశాబ్దాలుగా గుర్తింపును పొందిన ఉద్యోగ సంఘాలను 2014 వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఉద్యోగసంఘాల గుర్తింపును రద్దు చేశారు. ప్రజల ఆధరణతో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం తిరిగి ఉద్యోగ సంఘాలకు గుర్తింపును ఇవ్వడం పట్ల ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్క, మంత్రివర్గ సభ్యులకు కృత్ణతలు తెలిపారు. నిజమైన జర్నలిస్టులకు మేలు జరగాలి : నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, ఐఅండ్‌పిఆర్ స్పెషల్ కమిషనర్ సి. హెచ్ ప్రియాంక, సిపిఆర్ఓ మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు.

## దశదినకర్మకు హాజరైన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 10 పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పదవ వార్డు మాజీ సభ్యులు ముత్త రాములు గారి భార్య ముత్త లక్ష్మీదేవమ్మ గారు అనారోగ్య రీత్యా చనిపోవడం జరిగింది . ఈరోజు వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.వారి కుటుంబ సభ్యుల తో కాసేపు మాట్లాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, జనంపల్లి మహేశ్వర్ రెడ్డి దాసరాజుల భాస్కర్ చరణ్ అనిల్ గట్టు రాజు, ప్రకాష్ చారి, అయ్యవారిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముకుందం గౌడ్ కురుమూర్తి సాగర్ ఆనంద్ సాగర్ వెంకటరత్నం నాయుడు ఆనంద్ సాగర్ కురుమయ్య శ్రీకాంత్ దిశెందర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి పడిపూజ సామాగ్రి విరాళం



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 10 పెబ్బేరు పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో "2023బి24" వ సంవత్సరం చివరి బ్యాచ్ గా ఉన్న కె.హనుమంత్ రెడ్డి గురుస్వామి, జి.బాలవర్ధన్ గురుస్వామి ఆధ్వర్యంలో శబరిమల ఇరుముడి కార్యక్రమానికి మిగులుబాటుగా ఉన్న 60,000/- రూపాయలతో.... ఏబి10,000/- రూపాయలు సుంకులమ్మ దేవాలయానికి విరాళాలుగా ఇచ్చి....%ఽ
%మిగతా 50,000/- రూపాయలతో పాటు అదునపుగా హనుమంత్ రెడ్డి గురుస్వామి 5000/- రూపాయలు కలిపి మొత్తం 55,000/- రూపాయలు గల పడిపూజ సామాగ్రిని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్(గురుస్వామి), అన్న ప్రసాద వితరణ చైర్మన్ కర్నాటి. శ్రీనివాస్ గౌడ్(గురుస్వామి), పున్న శ్రీనివాసులు(గురుస్వామి), ధరూర్ శ్రీనివాసులు(గురుస్వామి), ఆలయ అర్చకులు గోవర్ధనా చారి(గురుస్వామి),%ఋూ% బుజ్జి (గురుస్వామి) మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ టీచర్లకు ఆలయ కమిటీ సభ్యులు సన్మానం



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 10 వనపర్తి జిల్లా పెబ్బేర్ పట్టణంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనటువంటి శ్రీ దొడ్ల దయానంద్ గారికి మరియు డి చిన్న రాములు గారికి శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి పెబ్బేరు ఆలయ కమిటీ తరఫున ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి వడ్డె ఈశ్వర్ గారు, అన్నదాన కమిటీ అధ్యక్షులు కే శ్రీనివాస్ గౌడ్ గారు, ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన చారి గారు, కమిటీ సభ్యులు ఉన్న శ్రీనివాసులు గారు, హనుమంత్ రెడ్డి గారు, గుర్రం రాజుగారు గారు,థరూర్ శ్రీను గారు,ప్రదీప్ కుమార్ గౌడ్ గారు,బాలవర్ధన్ గారు,అనిల్ కుమార్ గౌడ్, బాల గౌడ్ గారు,వినోద్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.

## తులసి మాల ముత్యాలమ్మ తల్లికి అంగరంగ వైభవంగా పట్టు వస్త్రాలు




తొలి సమయం నర్సింహులపేట సెప్టెంబర్ 10 : మండల కేంద్రంలో శ్రీ . తులసి మాల ముత్యాలమ్మ తల్లి బుధవారం పుట్టినరోజు. వేడుకలు అంగరంగ వైభవంగా తల్లికి డప్పు చప్పులతో పట్టు వస్త్రాలు అమ్మవారికి సమర్పించి శివాలయం అర్చకులు దేవేంద్ర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూలదండలతో వస్త్రాలు అలంకరించారు గత తాతల తండ్రుల నుండి ఎన్నో సంవత్సరాలుగా ముత్యాలమ్మ తల్లి రాళ్ళల్లో ఏర్పడింది యువకులు ముందుకొచ్చి అమ్మవారికి గుడి నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగింది ప్రతి సంవత్సరం పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగు తాయి. పట్టు వస్త్రాలు గడ్డి యాకయ్య మంజుల దంపతులు సమర్పించారు ఈ కార్యక్రమంలో గడ్డి ఆంజనేయులు సంధ్య బేతమల రమేష్ గుండాల బిక్షం భారీ లింగయ్య జగన్ అలువాల రవి గుండాల రాజ్యలక్ష్మి బేతమల్ల సువాసిని జమున సంధ్య తదితరులుపాల్గొన్నారు

### “కోయ మూలాలను మరిచి”న

# సమ్మక్క-సారక్క గద్దెల నిర్మాణం..

**“శ్రీ సమ్మక్క సారలమ్మ పగిడిద్ద రాజు,గోవిందరాజు, గద్దెల నూతన నిర్మాణం మేము వ్యతిరేకం కాదు అని కానీ ఆ ఏర్పాటు చేసే విధానం లో ఆదివాసి సంఘాల అభిప్రాయాలు, ఆదివాసి పెద్దల అభిప్రాయాలు,వేల్పు జాతరల తలపతుల సలహాలు సూచనలు, ఎందుకు తీసుకోలేదు అని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ ఎ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు రవి సంయుక్తముగా ఓ ప్రెస్ నోట్ విడుదల చేసారు వారి అభిప్రాయాలను అనుసరించి”**

- మేడారం గద్దెల మార్పిడిలో ఆదివాసి పెద్దల, సంఘాల,తలపతుల అభిప్రాయాలు తెలుసు కోవాలని కోరుతున్న తుడుం దెబ్బ, ఆదివాసి విద్యార్థి సంఘము
- సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవింద రాజు కేవలం పూజారుల దేవతలు కాదు యావత్ భారత దేశ ఆదివాసీల దేవతలు
- చరిత్ర తెలువ కుండా ఏక పక్ష నిర్ణయాలు తీసుకుంటే చారిత్రక తప్పిదం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆదివాసీ సంఘాలు..
- పునరాలోచన సమావేశం నిర్వహించి మంత్రి సీతక్క చొరవ చూపాలని వెల్లు వెత్తుతున్న అదివాసి సామాజిక సంఘాల అభిప్రాయాలు
- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్

**ఏఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి..**



**తొలి సమయం, ప్రాధాన ప్రతినిధి మహబూబాద్ సెప్టెంబర్ 10:** “ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు ఆదివాసీ అస్తిత్వం పరిరక్షణకు సంబంధించిన,అనేక అభిప్రాయాలను తెలిజేశారు. సమ్మక్క-సారలమ్మ గద్దెల నూతన నిర్మాణం పై అనేక అనుమానాలు, అభిప్రాయాలు వ్యక్తం చేసారు, గద్దెల నిర్మాణంలో సాంచి స్తూపం ఆనవాళ్లు నాలుగు దిక్కుల ద్వారాలకు ఏర్పాటు చేసారు అన్నారు హిందుత్వ ఆనవాళ్ళు కూడ ఉన్నాయని అన్నారు వంద ఏళ్ల తర్వాత కోయల జాతర కాకుండా పోయే పరిస్థితి ఉన్నదని అన్నారు హిందువుల,లేదా బౌద్దుల జాతర గా మాట్లాడుకునే స్థితికి నెట్టివేయ బడే ప్రమాదం ఉన్నదన్నారు. సమ్మక్క దేవర ఒక పూజారుల తో పాటు అఖండ భారత దేశం లో 101 కోయ రాజ్యాల లో 750 ఇంటి పేర్ల కి అందరి దేవర గా నాటి కోయ రాజులు కొలిచారు అని గుర్తు చేసారు,ఏక పక్ష నిర్ణయం ఎలా చేశారని, ఆదివాసీ సమాజానికి సమాధాన చెప్పాలి అన్నారు గద్దెల మార్పిడిలో ఏక పక్ష నిర్ణయం వలన మొత్తం జాతి ఆగ్రహనికి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది అని నిప్పులు చెరిగారు 1944 లో మేడారం గద్దెల మార్పిడి చేయాల్సి వచ్చినపుడు 30 కోయ6 గూడెల పెద్ద మనుషుల అభిప్రాయాలు నిర్ణయాల ప్రకారం నడుచుకున్న జ్ఞాపకాలు మరిచి పోవడం సరికాదు అన్నారు ముత్తి పెల్లి ఎంకి చావు కొచ్చినట్లు నేడు, ప్రభుత్వం గుడి కి 50 కోట్లు జారీ చేయడం తో సమ్మక్క దేవర గద్దెలు, సంస్కృతి సంప్రదాయాలు ఆదివాసీ అస్తిత్వ ఆనవాళ్లు లేకుండ చేసుకోవడం అంటే మన కళ్ళ లో మన వేలు పెట్టుకోవడం అన్నారు, గద్దెల నిర్మాణానికి సంబంధించిన ఆర్కిటెక్చర్ ఆదివాసితరులకు ఇవ్వడం వలన చరిత్రక తప్పిదాలు జరుగుతాయి అని, అభిప్రాయాలలు అనుమానాలను వ్యక్తం చేశారు. ఆర్కిటెక్చర్ లో రాయి బండాని వంశం మూలం సమ్మక్క వంశం ఆడవాళ్లు, మూడవ గట్టు వంశం సారలమ్మ, నాలుగోవ గట్టు వంశం పగిడిద్దరాజు, సనప గాని వంశం, గోవిందరాజు ల ఆనవాళ్లే లేకుండా కనుమరుగు కు పాల్పడితే చరిత్రను వక్రీకరించిన వాళ్ళుగా మిగిలి పోతారని అన్నారు.. అభివృద్ధి పేరిట కోయల మూలాలను నాశనం చేసువడం బావ్యం కాదన్నారు.. భవిష్యత్ తరాలకు సమ్మక్క-సారలమ్మ జాతర ఆనవాళ్లు లేకుండే చేసుకోవొద్దు అని హితవు పలికారు
ఈ గుర్తులు మరిచి పోవడం
సమ్మక్క- సారక్క దేవరలు మిమ్ములను ఎలా క్షమిస్తారు!..
సమ్మక్క దేవర రాయి బండాని వంశ చరిత్ర పడగ(డాల్ గుడ్డ) బొమ్మ లు, వారి పూర్వ చరిత్ర ఉంటుంది. ఆ బొమ్మల ఆనవాళ్ళు డిజైన్ లో ఎందుకు లేవు? అన్నారు వారి కి పవిత్ర జంతువు ఒంటి కొమ్ము దుప్పి, ఇది సమ్మక్క దేవర పకృతి రూపం అన్నారు ఐదవ గొట్టు రాయి బండాని గోత్రం, నుదుటి బొట్టు: త్రిశూలం
రాజ్యం గుర్తు: ఐదు భాగాలు కలిగి ఉంటుంది
గోత్రం జంతువు,ఒంటి కొమ్ము దుప్పి
పూజించే జంతువు, గేదె
గోత్రం పక్షి పావురం,గోత్రం వృక్షంవెదురు చెట్టు వాహనంతెల్ల గుర్రం,పూజిత వృక్షం: మారేడుచెట్టుఆర్తి బిడ్డలు: రావుల, ఆలం, గడ్డం, పుజారి, మాదరి,ఎంద్రిక, తోగరి
వడ్డే (పుజారులు) సిద్ధబోయిన వారి మూలం కొత్త గుడి, గద్దెల నిర్మాణం లో ఆనవాళ్ళు ఎక్కడ ఉన్నాయి అని ఆగ్రహం వ్యక్తం చేసారుఇలా 5 వ గొట్టు మూలలు లేని గుడి నిర్మాణం దేనికోసం అని అన్నారు.
చివరిగా సమ్మక్క వంశం రాయి బండాని, వంశం లో పుట్టిన మంత్రి కూడ ఆలోచన చేయక పోవడం బాధాకరం అని విచారం వ్యక్తం చేసారు.. సమ్మక్క దేవర మూలాల తో పరిహాసం చేయకుండా గద్దెల నిర్మాణం పై పునరాలోచన చేయాలి అన్నారు.
భక్తుల సౌలభ్యం కోసం సమ్మక్క దేవర కుడి వైపు ఉన్న భర్త పగిడిద్దరాజు గద్దెను మార్చటం పకృతి ధర్మాన్ని విస్మరించటమే అని మండిపడ్డారు. సమ్మక్క పక్కన ఉన్న భర్త పగిడిద్దరాజు గద్దెను వెనక్కు ఎలా పంపుతున్నారు అని ప్రశ్నించారు. పూర్వం కోయ పెద్దలు ఈ వాస్తు విధానం తెలువకుండా గద్దేల నిర్మాణం చేశారా అని మండిడుతూ ప్రశ్నించారు. రెండవ భార్య నాగులమ్మ కి ఈ ఆర్కిటెక్చర్ లో స్థానం ఎందుకు లేదు అని అన్నారు, సిమెంట్ కట్టడాల లో నాగులమ్మ పుట్ట బంధి అయ్యింది అన్నారు. పూర్వం రావి చెట్టు మీద నాగు పాము కింద పుట్ట తో కూడిన సహజ తత్వం తీసుకు రావాలని అన్నారు. సమ్మక్క నాగులమ్మ కు అక్క చెల్లెలు అనే విషయం తెలువకుండా పకృతితిని ధ్వంసం చేసే వికృత చేష్టలు గా భావించాల్సి వస్తుంది అన్నారు
సమ్మక్క చెల్లెలుగా నాయక పోడు ల లక్ష్మీదేవర ప్రసిద్ధి ఆ దేవర ఆట పాటలు ప్రసిద్ధి, పూర్వం నుండి గుడి బయట గద్దె ఉండేది అన్నారు ఈ ఆర్కిటెక్చర్ లో ఈ దేవర లేదు అన్నారు.
అధికారులు జిల్లా కలెక్టర్ మిగతా అధికారులు అదివాసీల మనోభావాలు పరిగణ లోకి తీసుకుంటూనే గతం లో జిల్లా కలెక్టర్ ల అభిప్రాయాలు వారి యొక్క ఇంటర్వ్యూ లు పరిశీలన చెయ్యాలి అని సూచించారు 2018 జాతర సమయం లో అప్పటి జిల్లా కలెక్టర్ ఏక పక్ష నిర్ణయాల వలన సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వక పోవడం వారి అభిప్రాయాలు గౌరవించక పోవడం మూలంగానే హింసాత్మక సంఘటనలు జరిగాయి అని గుర్తుకు చేసారు. ముక్యంగా మా అస్తిత్వం మూలల పరిరక్షణ కు సంబదించి కలెక్టర్ కు ముందు చూపు ఉండాలని కొరారు.

గోదావరి లోయ లో ఛత్తీస్ ఘడ్,మహారాష్ట్ర ఒరిస్సా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో 300 వేల్పు జాతర లపై అధ్యయనాలు ఉన్నాయి అన్నారు కానీ వాటికి బిన్నంగా నేడు గద్దెల ఏర్పాటు జరుగుతుందని అన్నారు

గద్దెల ఏర్పాటు లో గ్రామస్తుల,సంఘాల , కోయ వేల్పు జాతర తలపతుల నిర్ణయం అవసరం అని సమ్మక్క యావత్ కోయ జాతి సాంస్కృతిక వారసత్వ సంపద అనే అంశాన్ని మంత్రి సీతక్క గుర్తించి పునరాలోచన సమావేశం నిర్వహించాలని అన్నారు. అందరి నిర్ణయాల మేరకు ఆదివాసి సంస్కృతి కళాలు ఉట్టి పడేలా గుడి నిర్మాణం ఉండాలి అన్నారు కలిసి కృషి చేయాలని అన్నారు.భిన్నంగా జరిగితే, ఆదివాసీల అస్తిత్వం మా కళ్ళముంగట ధ్వంసం కానీయ్యం అని ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

## టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

**ఉపాధ్యాయులే సమాజ సమాజ నిర్మాతలు**

**జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య**



తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 10ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని, లయన్స్ 320%ఖీ% జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య అన్నారు స్థానిక లయన్స్ భవన్ లో తొర్రూరు టీచర్స్ 6వ ఇన్స్టాలేషన్ మరియు సెప్టెంబర్ 5 గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల పురస్కారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మొదటి ఉపజిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి పూర్వ జిల్లా గవర్నర్లు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి తమ్మెర లక్ష్మీనరసింహారావు గారితో కలిసి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని టీచర్స్ క్లబ్ అయినందున ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా గత సంవత్సరం చింతల సురేష్ అధ్యక్షతన వివిధ పాఠశాలలో స్టడీ మెటీరియల్స్ అందించడం పరీక్షా సామగ్రి అందించడం మౌలిక వసతుల కల్పనలో కృషి చేయడం చాలా అభినందనీయం అన్నారు వీటితో పాటు పర్యావరణ పరిరక్షణ హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం ఆరోగ్య సమాజం నిర్మించడంలో భాగంగా డయాబెటిక్ క్యాంపులు నిర్వహించడం పలు సందర్భాలలో అన్న ప్రసాదన్న వితరణ పేద మహిళలకు చీరల పంపిణీ పాఠశాలను విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు
నూతనంగా కార్యవర్గం చింతల సురేష్ ఆర్థిక సహకారంతో చిట్యాల పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు బ్యాగులు మరియు నిరుపేద మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎద్దు వెంకన్న మాట్లాడుతూ అవసరార్థులకు అనాధలకు సహాయ సహకారాలు అందించడమే లయనిజం యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే కాలంలో తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు సహాయం అందించడంలో కృషి చేస్తానని అన్నారు
తొర్రూర్ లోని లయన్స్ భవన్ లో డిస్ట్రిక్ట్ 320 ఎఫ్ రీజియన్ 6, జోన్ 2 పరిధిలో, ఈరోజు 6వ ఇన్స్టాలేషన్ కార్యక్రమం %ఽ% టీచర్స్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది
ఈ సందర్భంగా ఈ సంవత్సరానికి రాబోయే సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు
లయన్ ఎద్దు వెంకన్న అధ్యక్షుడిగా, లయన్ ఇల్లందుల శ్రీనివాస్ జనరల్ సెక్రటరీగాతోట రమేష్ కోశాధికారి గా బాధ్యతలు స్వీకరించారు
ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి పెద్ద వంగర మండల విద్యాశాఖ అధికారి బుదారపు శ్రీనివాస్ దంతాలపల్లి మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి హాజరై టీచర్స్ క్లబ్ తొర్రూర్ వారిచే గుర్తించబడిన 16 మంది ఉపాధ్యాయులను లయన్ పెద్దలతో కలిసి సన్మానించారు
ఈ కార్యక్రమంలో జిల్లా లయన్ లీడర్స్ ప్రకాశం గారు, రమణారెడ్డి వెంకటరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి రేగూరి వెంకన్న రీజియన్ చైర్మన్ దామెర సరేష్ చిదిరాల నవీన్ డాక్టర్ నాగవాణి గారు , వివిధ క్లబ్బుల అధ్యక్షులు సూరం రామ నరసయ్య, తుమ్మూరు శ్రీదేవి, తల్లాడ హిరదర్, టీచర్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షులు సూరం ఉపేందర్ రెడ్డి గారు,కొలుపుల వీరన్న ,వెలిదే సురేష్ గారు పూర్వ అధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య కొలువుల శ్రీనివాస్ ,కిషన్ నాయక్ బా తుక బుచ్చిరామయ్య గుర్రం వెంకన్న తదితరులుహాజరై, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు

దిన పత్రిక
తొలి సమయం
గురువారం11 సెప్టెంబర్ 2025

## ఎమ్మెల్సీ, కవితతో సామాజిక కార్యకర్త కర్నె రవి కీలక భేటీ.



తొలి సమయం, మణుగూరుసెప్టెంబర్, 10.మణుగూరు సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ తనయ కలవ కుంట్ల కవితతో మంగళవారం హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వెళ్లి ఆమెతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుమారు అరగంట పాటు తాజా రాజకీయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. పినపాకనియోజక వర్గం లో తాజా రాజకీయ అంశాలతో పాటు పలు విషయాలు, వారిద్దరు చర్చించినట్టు తెలుస్తుంది. అలాగే నియోజకవర్గం లో రవి ఇప్పటి వరకు చేపట్టిన సామాజిక, రాజకీయ కార్యక్రమాలను,లక్ష్యాలు, అజెండాను ఎమ్మెల్సీ కవిత ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఈ క్ర మంలోనే కవిత, సామాజిక కార్యకర్త రవి ఏయే అంశాలపై చర్చించారన్న వివరాలు బయటకు రాలేదు. కానీ.. వీరిద్దరి భేటీ మా త్రం..ఇటు కార్మికుల వర్గం, రాజకీ య పార్టీలు, విశ్లేషకులలో పాటుతో, భద్రాద్రి జిల్లా రాజకీయ వర్గా ల్లో నూ హాట్ టాపిక్‌గా మారింది. మీడియా వర్గాలలో కూడా తీవ్ర చర్చనీయ అంశంగా మారింది.

### వీరనారి (చిట్యాల) చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సిఐటీయు



తొలి సమయం , ఇల్లందుసెప్టెంబర్, 10.స్థానిక సిఐటీయూ కార్యాలయం వద్ద సి ఐ టి యు ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సిఐటీయు నాయకులు ఈ కార్యక్రమం లో అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు, వజ్జ సురేష్, కామ నాగరాజు, కల్లేపల్లి మరియా, బీ దేవేంద్ర ఆరెం అరుణ,పద్మ, ఎం వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఇల్లందులో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 10.ఇల్లందు పట్టణంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

అనంతరం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, సతేళ్ళ గిరి మాట్లాడుతూ, విసునూరు దొరలకు వ్యతిరేకంగా రైతులతో సాయుధ పోరాటం చేశారని. భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట చరిత్రను భావితరాలకు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పట్టణ కార్యదర్శి జాఫర్, సుదర్శన్ కోరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వచ్చా సత్యనారాయణ, మేడ పల్లి దాసు,సతేళ్ళ గిరి, కంచర్ల శ్రీనివాస్, చిన్న శ్రీను, గుండంపెల్లి సతీష్, రాజేందర్, చనుమల రామకృష్ణ, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జిల్లా చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు పరామర్శ



తుల సమయం, ఇల్లందుసెప్టెంబర్ , 10. బి ఆర్ ఎస్ బయ్యారం మండల వైస్ ప్రెసిడెంట్ భానోత్ మురళి అక్రమ కేసు లో జైలు కీ వెళ్లి 33 రోజుల జైలు జీవితం గడిపిన తర్వాత విడుదల అయినా సందర్భంగా మురళీ నివాసానికి వెళ్ళి బాగోగులు తెలుసుకోనీ మురళీ కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడి, అలాగే కస్తూరి నగరం పంచాయతీకి సంబంధించిన భూక్యా కొటేష్ సి ఎం ఆర్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కు ఇవ్వడం జరిగింది.

# కల్యాణలక్ష్మి %-% షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి



తొలి సమయం పాలకుర్తి సెప్టెంబర్ 10పాలకుర్తిలో 56 మందికి చేసిన స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాలకుర్తి మండల క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి %-% షాదీ ముబారక్ పథకం కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 56,06,496 విలువైన చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి చేతుల మీదుగా అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం తీసుకువచ్చిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నాం. పేద కుటుంబాల కూతుళ్ల పెళ్లిళ్లకు ఆర్థిక అండగా ఈ పథకం మారింది. ప్రతి కుటుంబం ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇది తోడ్పడుతోంది అని తెలిపారు..అలాగే, లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల అభ్యున్నతే తమ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి %-% సంక్షేమ పథకాల అమలులో ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు..

కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న కుటుంబాలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు..

# సాయుధ పోరాటాన్నివక్రీకరించేందుకు బిజెపి కుట్ర: సిపిఐ



తొలి సమయం, వనపర్తిసెప్టెంబర్, 10.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించేందుకు బిజెపి కుట్ర చేస్తోందని, తిప్పి కొట్టాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేశ్ పిలుపునిచ్చారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి రమేశ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల, దొరలు భూస్వాముల పీడనం నుంచి ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సిపిఐ ఆధ్వర్యంలో జరిగింది అన్నారు. దొరల దౌర్జన్యం ఆగడాలకు వ్యతిరేకంగా చిట్యాల ఐలమ్మ సిపిఐ లో చేరి ప్రజల పక్షాన పోరాటం చేసిందన్నారు. 3000 గ్రామాలను దొరల నుంచి విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఉందన్నారు. పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టు వీరులు అమరులయ్యారన్నారు. భూమి భుక్తి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని, బిజెపి హిందూ- ముస్లిం పోరాటంగా చిత్రీకరించే కుట్ర చేస్తోందన్నారు. ప్రజలకు అబద్ధాలు చెప్పి నమ్మించేందుకు ఆపసోపాలు పడుతుందన్నారు. ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి అసలైన వారసులు కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ,శ్రీరామ్, ఎర్ర కురుమయ్య,రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు శిరీష,శ్రీదేవి, భూమిక,మహిళా నేతలు వెంకటమ్మ, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడాలి: కృష్ణవేణి



తొలి సమయం, వనపర్తిబీసెప్టెంబర్, 10.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా, హక్కుల సాధనకై పోరాడాలనిన్ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి పిలుపునిచ్చారు. ఈరోజుఐలమ్మ 40వ వర్ధంతిని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి శ్వేతా నగర్ ఆఫీస్ లో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన పండించిన పంట ను అన్యాయంగా తరలించకపోతున్న విసునూరు దొర రామచంద్ర రెడ్డి పై తిరగబడి తరిమికొట్టిందన్నారు. తుపాకి ధరించి భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దూకిందన్నారు. కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయలేదని ఆ పోరాట స్ఫూర్తిని మహిళలు పునికి పుచ్చుకోవాలి అన్నారు. ఇప్పటికీ మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు, వరకట్నం వేధింపులు ఆగటం లేదన్నారు. వ్యతిరేకంగా పోరాడాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు శిరీష, భూమిక, వెంకటమ్మ, శ్రీదేవి, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి

### మానవ తప్పిదం, ఆశ/ భయము పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయి

### ఇల్లందు డిఎస్పి చంద్రబాను.



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 10.

సాహితీ జూనియర్ కాలేజీలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాల గురించి, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ సైబర్ నేరాలపట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, మరియు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదన్నారు. ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని సూచించారు. చదువుకోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అంది పోచుకోవడం జరుగుతుంది అన్నారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి డ్రగ్స్ ఇతర పదార్థాలకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. డ్రగ్స్ మూలంగా సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ మాధకద్రవ్యాల లను తరిమి కొట్టడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, యువత కూడా మాధకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మాధకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని యువతకు పిలుపునిచ్చారు.

విద్యార్థి దశలో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు నేర్చుకోవడం చాలా ముఖ్యం,మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలి అధిక వేగాన్ని నియంత్రించడానికి స్పీడ్ లేజర్ గన్ ద్వారా కేసులు నమోదు చేయడం జరుగుతుంది, మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపవద్దని సూచించారు, తల్లిదండ్రులు కూడా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు దాటేటప్పుడు రోడ్డుపై నడిచేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

ఈ దశలో కష్టపడి చదివితే జీవితం బాగుపడుతుంది..

ఈ కార్యక్రమంలో కాలేజీ యజమాన్యం తోపాటు ఇల్లందు ఎస్ హెచ్ ఓ పి సురేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో 4 నార్మల్ డెలివరీలు

### ఏజాన్సీ ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై విశ్వాసం పెంచిన కోమట్లగూడెం పీహెచ్‌సీ! కష్టాల్లోనూ కర్తవ్యమే ధర్మమని నిరూపించిన డాక్టర్ సాయినాథ్, వైద్య సిబ్బంది కి మండల ప్రజల అభినందనలు





తొలిసమయం కొత్తగూడ :మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని కోమట్లగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేవలం 24 గంటల్లో 4 సాధారణ డెలివరీలు విజయవంతంగా జరగడం, ఏజాన్సీ ప్రాంత ప్రజలకు ఎంతో భరోసా కలిగించింది.డాక్టర్ సాయినాథ్ నేతృత్వంలోని వైద్య బృందం స్టాఫ్ నర్సురాజమణి ఏ ఎన్ ఏం స్వరూప, వెంకటలక్ష్మి,మల్లీశ్వరి ఆశలు రజిత,శ్రీదేవి కంటినజెంట్ వర్కర్ సమ్మయ్య కష్టతర పరిస్థితుల్లోనూ పేద ప్రజలకు నమ్మకమైన సేవలు అందిస్తూ, ప్రభుత్వ వైద్యంపై విశ్వాసాన్ని బలపరిచింది.మండల ప్రజలు, ఉన్నతాధికారులు డాక్టర్ సాయినాథ్ సేవలను అభినందిస్తూ ఏజాన్సీ ప్రాంతంలో కూడా నాణ్యమైన, నమ్మకమైన వైద్యం అందుబాటులో ఉందని నిరూపించారు. ప్రైవేట్ వైద్యం వైపు ప్రజలు మళ్ళకుండా ప్రభుత్వ వైద్యాన్ని ఆశ్రయించేలా మార్పు తెచ్చారు" అంటూ ప్రశంసలు కురిపించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేట్ వైద్యం అందని ద్రాక్షగా మారిన వేళ%ొా% కోమట్లగూడెం పీహెచ్‌సీ పేదలకు
అన్నం పెట్టినవాడిని అన్నదాత అంటారు%ొా% ప్రాణం కాపాడినవాడిని దేవుడంటారు అన్నట్టుగా డాక్టర్ సాయినాథ్ ఇప్పుడు ఏజాన్సీ ప్రజలకు నమ్మకమైన వైద్య దేవుడిగా మారిపోయారు.

# మమ్ములను వద్దు అంటే బ్రతికేది ఎలా?

### మోడల్ స్కూల్ లో 8 సంవత్సరాలుగా వంట చేస్తున్నాం, నోటిఫికేషన్ పేరున కొత్త వారికి కాకుండా మమ్ములనే రెగ్యులర్ చెయ్యాలి సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలి,నేషనల్ హ్యూమన్ రైట్స్ డిమాండ్



తొలి సమయం మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 10:8సంవత్సరాలుగా పిల్లలకు వంట చేస్తున్నాం నోటిఫికేషన్ పేరున మన్నులను తీసేస్తే మేము ఎలా బ్రతుకాలి అంటున్నారు శైలజ, పుష్పలత వారి వివరాల ప్రకారం...మోడల్ స్కూల్ లో వంట మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామంలోనీ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో వంట పనిచేస్తున్న పింగళి పుష్పలత, పిల్లి అనిత లు హాస్టల్ ప్రారంభించినప్పటి (2017) నుండి తక్కువ వేతనంతో ఎంతో శ్రమ పడుతూ విధులను నిర్వర్తిస్తున్నారు.ప్రస్తుతం హాస్టల్ లో స్పెషల్ ఆఫీసర్ శైలజ,విజయ్ కుమారి జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి పనిచేస్తున్న సిబ్బందిని పక్కన పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని ఆందోళన పడుతున్నారు విషయాన్ని మహబూబాద్ జిల్లాలోని హ్యూమన్ రైట్స్ ఆఫీసును సంప్రదించారు.ఇట్టి విషయంపై స్పందించిన మానవ హక్కుల న్యాయ సేవ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ...వెంటనే నోటిఫికేషన్ నిలుపుదల చేసి వారిని ఆదుకొని రెగ్యులరైజేషన్ చేయాలని జిల్లా అధికారులను రాష్ట్ర అధికారులను కోరారు.అధికారులు స్పెషల్ ఆఫీసర్ శైలజ, విజయ్ కుమారి, కొందరు కలిసి వారిపై తప్పుడు ఆరోపణలు సృష్టించి వీళ్లను తొలిగించే ప్రయత్నం మానుకోవాలి అన్నారు.వారినే కొనసాగించే విషయంపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పైన తెలిపిన వారిని రెగ్యులర్ చేయాలని మానవ హక్కుల మానవ హక్కుల సంఘం మహబూబాబాద్ జిల్లా తరపు నుండి వారికి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మెంబర్ గంధం లాలయ్య, మహబూబాద్ జిల్లా కమిటీ సభ్యులు బండమీది సంపత్, గాదే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండా పట్టి నిజాం దేశ్ ముఖ్ లను గడగడ లాడించిన వీర వనిత చాకిలీ ఐలమ్మ

### భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చిహ్నం బాంచన్ దొర కాల్ మొక్త అన్న చేతులె బందుకులై సాయుధా పోరాటానికి నాంది పలికిన వీరనారి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సుంకరి వీరయ్య గారు



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 10 2025: మహబూబాబాద్ పట్టణ లోని పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో జరిగిన తెలంగాణ సాయుధా పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 40వర్థంతి సభ సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సభ ను ఉద్దేశించి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సుంకరి వీరయ్య ,జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ , మాట్లాడుతూ,నిజాం నియంతృత్వ పాలనపై తిరుగుబాటు చేసిన యోధురాలు ఐలమ్మ.బండెనుక బండి కట్టి పదహారు బండి కట్టి ఏ బండ్లో పోతావు కొడుకో నిజాం సర్కానోడా అని 1945లో ఆరుట్ల రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్ర సభ కార్యాకర్తలు ఐలమ్మ పండించిన ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్పించి దేశ్ ముఖ్ గుండాలను పాలకుర్తి వీదుల్లో తరిమి కొట్టిన చరిత్ర కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఐలమ్మ గారిది.

తెలంగాణ సాయుదా పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి వైఖరిని తిప్పికొట్టాలని అన్నారు...తెలంగాణ రైతంగా సాయుదా పోరాటం నేటితరానికి ఆదర్శమని అన్నారు.. కానీ పోరాటానికి సంభంధం లేని బిజెపి %=ూా% కులాల మధ్య మతాల మధ్య ఘర్షణాలకు ప్రోత్సహస్తూ దేశంలో మతకాలహాలకు ఆజ్యం పొసే విదంగా మాట్లాఫుతున్నారని అన్నారు.1941నుండి 1951 వరకు సాగిన నైజం నవాబ్ నిరంకుసత్వనికి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో విరోచత పోరాటం జరిగిందని అన్నారు.ప్రజలపై దోపిడీ పిదనాలకు వ్యతిరేకంగా జరిగిన ఆ పోరాటం చరిత్రత్మకమైన పోరాటామని అన్నారు.దొడ్డి కొమరయ్య అమరాత్వంతో ప్రజలు సాయుదా పోరాటాన్ని ఉదృతం చేసారని 10లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి గ్రామాల్లో స్వయం పాలన ఏర్పాటు చేసుకొన్నారని అన్నారువిరోచత పోరాటంలో గడీల పాలనకు స్వప్తి చెప్పి దొరలను భూస్వాములను పెత్తం దారులను నైజం పాలనలోని రజాకార్లను పటేల్.పట్వరిల వ్యవస్థలో బాంచన్ ని కాలుమోక్తా అన్న చేతులతో బందుకు పట్టి తరిమి తరిమి కొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు.తెలంగాణ సాయుదా రైతంగా పోరాటంలో 4500మంది ప్రాణ త్యాగంచేసిన చరిత్ర కమ్యూనిస్టులదేనని అన్నారు.

తెలంగాణ రైతంగా సాయుదా పోరాట చరిత్రలో చరిత్రలో ఎక్కడ బిజెపి %=ూా% లేదని ఉంటే ఒక్క పేరు అయినా చెప్పాలని డిమాండ్ చేసారు.

అమరుల పోరాట స్పూర్తితో ఉద్యమించాలని పట్టణంలో గుడిసె వేసుకున్న నీరు పేదలకు ఇంటి పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పథకాలు అమలు అయ్యే అంతవరకు ప్రజలపై దోపిడీ ఉన్నంతవరకు పోరాటాలు ప్రజల తిరుగుబాటు ఉంటుందని హేచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగుల భాస్కర్ గారు

రాష్ట్ర కమిటీ సభ్యులు %వీ ఎ% రమణగారు జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి గునిగంటి మోహన్ ఒన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు పట్టణ కమిటీ సభ్యులు చిపిరి యాకయ్య.కుమ్మరి కుంట్ల నాగన్న.బానోత్ వెంకన్న. చాంగంటి భాగ్యమ్మ.తోట శ్రీనివాస్.%వీణ% రజాక్. శాఖ కార్యదర్శి లు ప్రజా సంఘాల భాద్యులు పార్టీ సభ్యులు సానుభూతిపరులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గున్నారు



# లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్

తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 10 2025:జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పర్యవేక్షణలో ఈనెల 13వ తారీఖున జిల్లాలో అన్ని కోర్టు ల ప్రాంగణలో నిర్వహించబోయే లోక్ అదాలత్ సద్విని యోగం చేసుకోవాలని, మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు . భూ వివాదాలు, రోడ్డు ర వాణా పరిహార క్లెయిములు, బ్యాంకు రుణ వివాదాలు, దాంపత్య, కుటుంబ గొడవలు, ఆస్తి తగాదాలు మొదలగు రాజకీయపరమైన అన్ని రకాల సివిల్, నేర సంబంధిత కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు.

## రోడ్డుపై ఆగిపోయిన గ్రామ పంచాయతీ ట్రాక్టర్



తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 10 శ్రీరంగాపూర్ మండలం నాగసాని పల్లెలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ పది రోజుల నుండి రోడ్డు పైనే నిలిచిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పది రోజుల క్రితం డీజిల్ అయిపోవడంతో ట్రాక్టరను రోడ్డు పక్కనే ఆపేశారు. దీంతో చెత్త వెయ్యడానికి గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు ఈ సమస్యపై గ్రామ అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## రైతులకు ఇస్తాం అన్న బోనస్ హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి సేవలాల్ సేన ఇల్లందు మండల అధ్యక్షులు రమేష్ పవార్.



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 10. ఎండా కాలం సీజన్లో రైతు సొసైటీ గవర్నమెంట్ కు రైతులందరూ వరి ధాన్య మేసి ఐదు నెలలు కావస్తున్న ఇప్పటిదాకా రైతులకు బోనస్ ఇవ్వకపోవడం అనేది చాలా బాధాకరమైన విషయం ఎంతో ఆశపడి కింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ వస్తుందని నమ్మ పలికి గవర్నమెంట్ ఈ ప్రభుత్వం కంటే ప్రైవేటు దళారులు 100 పెట్టి ఎక్కువకే కొంటున్న గాని రైతుకు బోనస్ వస్తుందని ఆశపడి రైతు సొసైటీకి మరి దాన్ని ఇవ్వడం అనేది జరిగింది కానీ ఇప్పటిదాకా రైతుకు బోనస్ ఇవ్వకుండా ప్రభుత్వం కల్లిబెల్లి మాటలు చెప్పి మభ్యపెడుతుంది రైతుకు ఇస్తానన్నది ఇవ్వకుండా అదే ఒక ఎంప్లాయ్ ఉంటే తనకు దీపావళి బోనస్ అనే దసరా బోనస్లని లక్షల జీతాలు ఇస్తూ కూడా బోనస్తులు ఇస్తున్నారు అదే రైతు కష్టపడి పండించిన ధాన్యానికి బోనస్ ఇస్తానని ఇవ్వకపోవడం ఇంకా ఎంతకాలం రైతులకు మోసం చేస్తూనే ఉంటారు ఇప్పటికైనా రైతులకు సకాలంలో బోనస్ ఇచ్చి తమ మాట నిలబెట్టుకోవాలని లేకపోతే ఆందోళన చేయడం తప్పదు అని డిమాండ్ చేశారు.

## యూరియా కోసం వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో రైతు మృతి



తొలి సమయం పెద్ద వంగర సెప్టెంబర్ 10 2025:మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం కాన్వాయి గూడెం గ్రామానికి చెందిన రైతు కసాని ఐలయ్య (36) రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది, స్థానికుల వివరాల ప్రకారంయూరియా కోసం కొడకండ్ల మండలానికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగిందని, చికిత్స కోసం
ఎంజిఎమ్ హాస్పిటల్లో చేర్చినారు ,చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినాడు అని స్థానికులు తెలిపారు.పెద్ద వంగర మండలంలో యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
ఎరువుల కోసం రైతుల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం నీమ్మకు నీరు ఎత్తకుండా ఉండటాన్ని చూసి స్థానిక రైతుల్లో ఆగ్రహం వెల్లువెత్తుతుంది.

## పురుషోత్తం జవహర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 10 2025:మహబూబాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన జీ.కే కోల్డ్ స్టోరేజ్ వ్యవస్థాపకుడు పురుషోత్తం జవహర్ సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ , హాస్పిటల్ కి వెళ్ళి వారి భౌతికదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకు మనోధైర్యన్నీ కలిగించారు.

దిన పత్రిక
తొలి సమయం
గురువారం11 సెప్టెంబర్ 2025

**ఎన్ హెచ్ ఆర్ సి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం**

**హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య**

**రాష్ట్ర కమిటీ సభ్యులుగా దుండ్ర కుమార్ యాదవ్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా తాటికంటి రవికుమార్ నియామకం**



తొలి సమయం భూపాల పెల్లి సెప్టెంబర్ 10: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు దుండ్ర కుమార్ యాదవ్ అధ్యక్షతన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ హాజరై సంస్థ బలోపేతంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రతి పౌరుడు తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకోవాలని అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మతాలకు అతీతంగా పరిపాలన సాగాలని కమ్యూనిటీల పేరుతో ఏర్పడిన విద్యావ్యవస్థలను రద్దు చేయాలని కామన్ విద్యా విధానం రూపొందించి వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్స్ అమలు చేసి న్యాయం చేయాలని ఆయన సూచించారు. దేశ సంపదను, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే అవినీతి, అక్రమార్కులను కఠినంగా శిక్షించే చట్టాలు రావాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు నిర్వహించాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించే బాధ్యతను జాతీయ మానవ హక్కుల కమిటీ తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య మాట్లాడుతూ వ్యక్తులు శక్తులుగా తమ వ్యక్తిత్వాన్ని నాయకత్వాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. పలువురికి నియామకాలు అందించారు.

రాష్ట్ర కమిటీ సభ్యులుగా: దుండ్ర కుమార్ యాదవ్
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ
అధ్యక్షులుగా: తాటికంటి రవికుమార్
ఉపాధ్యక్షులుగా: సంగెం రాజేందర్ నాంపల్లి వీరేశం
ప్రధాన కార్యదర్శిగా: వేల్పుల మహేందర్
సంయుక్త కార్యదర్శిగా: మేరుగు సురేష్ గౌడ్ శిల్పాక నరేష్
ప్రచార కార్యదర్శిగా: బూర ముక్తేశ్వర్
అధికార ప్రతినిధిగా: జోగుల సంపత్
భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులుగా: ఇప్పకాయల రాధాకృష్ణ
మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులుగా: బొల్లెపల్లి రాజ్ కుమార్
గణపురం మండల అధ్యక్షులుగా: జగన్ తదితరులను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై ఎంతో బాధ్యతతో తమకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యకు, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పని చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, హైకోర్టు న్యాయవాది మంత్రి రాకేష్, స్టేట్ సోషల్ మీడియా టీం సభ్యులు అమృత అశోక్, టేకుమట్ల మండలం అధ్యక్షులు శాస్త్రాల కిరణ్, తెలంగాణ ఉద్యమకాల సంఘం జిల్లా అధ్యక్షులు గట్టయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూర్ లో వృత్తి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి.**

**ముఖ్య అతిథులుగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ బొల్లం అశోక్, పి ఆర్ ఎస్ వి జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య**




తొలి సమయం తొర్రూర్ సెప్టెంబర్ 10 2025:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా తోరూర్ మండల కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, మండల అధ్యక్షులు సోమయ్య, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, వెంకటాచారి, బంధు నారాయణ, సిఐటియు నాయకులు జమ్మల శ్రీను, దొమ్మటి సోమయ్య, ఉమా గాని యాకయ్య, జేఏసీ నాయకులు మంగళపల్లి ఉపేందర్, పూర్ణచందర్, కార్తీక్, మధు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన కలెక్టర్**



తొలి సమయంమహబూబాబాద్ సెప్టెంబర్ 10 2025: వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్లు, (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి,తదితరులు

# ప్రతి పేద ఇంటికి... ఇందిరమ్మ ఇళ్లు

**విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం**

**వరంగల్ ఈస్ట్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేత**

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 10:ప్రతి పేద ఇంటికి... ఇందిరమ్మ ఇళ్ల ఇస్తామని... విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని
రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హామీనిచ్చారు. బుధవారం వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ వరంగల్ ఈస్ట్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుడికి ఐదు లక్షలు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపడుతుందన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి సురేఖ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. నిరుపేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారన్నారు. అటువంటి పేద వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతినిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడొద్దుల్లా ముందుకు తీసుకెళుతున్నారని మంత్రి సురేఖ తెలిపారు.

# సూర్యం కాంతం వంటగది హొటల్ ను ప్రారంభించిన ప్రభుత్వవిప్ రామచంద్ర నాయక్




తొలి సమయం హైదరాబాద్ డెస్క్ సెప్టెంబర్ 10 2025:హైదరాబాద్, మాదాపూర్‌లోని "సూర్యకాంతం నానమ్మ వంటగది" రెస్టారెంట్‌ను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భం లో మాట్లాడుతూ ఆయన, పారంపర్య ఆహారాన్ని ఆధునికతతో కలిపి అందించే ఈ వంటగది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఇంటి వంటల రుచి, నాణ్యతను అందరికీ చేరవేయడం మంచి ఆలోచన అని పేర్కొన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా(పంపిణీ) సమాచారాన్ని ముందస్తుగా రైతులకు ఇవ్వాలి



**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

తొలి సమయం మే మహబూబాబాద్ సెప్టెంబర్ 10 2025: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ కె. అనిల్ కుమార్, వ్యవసాయ, సహకార, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తాహసిల్దార్లతో ఇప్పటివరకు జరిగిన, రేపటి నుండి జరగబోయే యూరియా సరఫరా (పంపిణీ) పై తీసుకుంటున్న చర్యలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు,
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ కోసం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు 25, వేల 800 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసామని, రేపు, రానున్న రోజుల్లో వచ్చే యూరియా సమాచారం క్షేత్రస్థాయిలో ముందస్తు గా రైతులకు అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,
ప్రతి కేంద్రంలో రైతులకు కావాల్సిన త్రాగునీరు, టెంట్లు సౌకర్యాలు కల్పించాలని,
అదనపు యూరియా కొనుగోలు కేంద్రాల కోసం సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదనలు సమర్పించాలని, పూర్తిస్థాయిలో సిబ్బంది ఉదయమే కేంద్రాలకు వెళ్లి వచ్చిన యూరియాను వేగంగా పారదర్శకంగా ఆన్లైన్, మిషన్ ద్వారా నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని,
ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందిలు కలిగిస్తే సంబంధిత వారి పై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,
జిల్లాలో ఇప్పటివరకు స్వచ్ఛభారత్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో జెడ్పి సీఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఏవో విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ సహకార , తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సుంకాల సమరానికి త్వరలో తెర

%న్యూఢిల్లీ : భారత్ అమెరికా సహజ భాగస్వామ్యపక్షాలు. ఈ చిరకాల, నిజమైన బం ధం ప్రాతిపదికననే ఇరుదేశాల మధ్య వా ణి జ్య ఒప్పందం సాకారం అవుతుందని ప్రధా ని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం ప్రధాని మోడీ ఎక్స్ సామాజిక మాధ్య మం ద్వారా వెలువరించిన స్పం దన ఇరుదేశాల ఇప్పటి అనిశ్చితత నడుమ అత్యంత కీ లకం అయ్యాయి. రెండు దేశాల మధ్య వా ణిజ్య అడ్డంకులు పరిష్కారించుకునేందుకు అన్ని విదాలుగా దౌత్యచర్చలు జరుగుతున్నాయని ట్రంప్ వెలువరించిన వ్యాఖ్యలకు స్పం దనగా మోడీ ట్రేడ్ డీల్ గురించి ప్రస్తావించా రు. ట్రంప్ ట్రూత్ సోషల్ వ్యాఖ్యలకు స్పందనగా మోడీ ఎక్స్ స్పందన వెలువడింది. రెండు దేశాలు మిత్రదేశాలుగా ఉన్నా యి. ఇది సహజసిద్ధమైన, ఎటువంటి ఇతర ప్రభావాలకు తావులేని బంధం అయి ఉంది. ద్వైపాక్షిక ట్రేడ్ డీల్ గౌరవప్రదంగా , పరస్పర ప్రయోజనాల కోణంలో నిలిచి తీరేందు కు అన్ని ప్రయత్నాలు సాగుతున్నాయని మోడీ తెలిపారు. త్వరలోనే ఒప్పందం కుదుర్చుకునేందుకు రెండు వైపుల నుంచి ప్రతినిధి బృందాలు రంగంలోకి దిగాయని చెప్పారు. భారతీయ సరుకులపై ట్రంప్ నుంచి ఏకంగా 50 శాతం వరకూ సుంకాల విధింపు ,తరచూ భారత్‌పై మోడీ ఘాటైన మాటల నడుమ ఇరుదేశాల మధ్య సంబంధాలు బెడిసికొట్టిన దశలోనే ఇప్పుడు మోడీ అంతకు ముందు ట్రంప్ నుంచి ట్రేడ్ డీల్‌పై సానుకూలత వ్యక్తం కావడం కీలక పరిణామం అయింది. వచ్చే కొద్ది వారాలలోనే తాను మోడీతో మాట్లాడే అవకాశం ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడంపై మోడీ కూడా సంతోషం వ్యక్తం చేశారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101